# మహాత్మాగాంధీ చిరస్మరణీయుడు



గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి, పార్టీ నాయకులు



ఆర్టీసీ కాలనీలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యాకుత్‌పుర బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి



టీఎంఆర్‌ఎస్ సైదాబాద్ బాయ్స్-1 స్కూల్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ విద్యాసాగర్



కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ లో మహిళకు మొక్కను అందజేస్తున్న ఎస్టేట్ మేనేజర్ గౌస్ మొహియుద్దీన్



ఏక్తా జనశక్తి ఫౌండేషన్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేష్ యాదవ్




సైదాబాద్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, పగిళ్లశ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్




గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కొత్తకాపు రవీందర్ రెడ్డి

## దళిత బంధు వాహనాలు అందజేత



మలక్‌పేట నియోజకవర్గం పరిధిలో దళితబంధు రెండో విడుతలో ఎంపికైన ఆరుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే అహ్మద్ బలాల మురుగునీటి సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందజేశారు. సోమవారం అక్బర్ బాగ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. పథకం కింద రెండో విడుతలో ఎంపికైనా లబ్ధిదారులకు దశలవారీగా సామగ్రిని అందజేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వం సాయం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో అక్బర్‌బాగ్ కార్పొరేటర్ మినాజుద్దీన్, జలమండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. - **సైదాబాద్, అక్టోబర్ 2**

## రూ.5 కోట్లతో జూనియర్ కాలేజీకి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్, అక్టబర్ 2 : ఛావునీ డివిజన్‌లో చంచల్‌గూడ జూనియర్ కాలేజీకి రూ. 5కోట్ల వ్యయంతో నూతన భవంతికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ శంకుస్థాపన చేశారు. సోమవారం చంచల్‌గూడ కాలేజీల ఆవరణలో జూనియర్ కాలేజీ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజీ నిర్మాణ విశేషాలను ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి వివరించారు. మొత్తం జీ+3 ఫ్లోర్‌లలో 40 గదులను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 24 తరగతి గదులు, 8 ల్యాబ్‌లు, 4 ప్రిన్సిపాల్, స్టాఫ్ రూంలు, 4 ఆఫీస్ తదితర రూంల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. జీ+3లో నిర్మిస్తున్న కాలేజ్ భవనంలో 45,458 చ.అడుగుల సామర్థ్యంలో భవన నిర్మాణ ప్రాంతం ఉంటుందన్నారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న పాత భవనం స్థానంలో కొత్తగా వారసత్వ కట్టడాలను ప్రతిబింబించే విధంగా నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఎంఏ.సలాం షాహిద్, నాయకులు అలీం, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకట్‌రాములు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కోసం అన్నిరాష్ట్రాల్లో స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న ఫెడ్ చైర్మన్ మద్దెల గంగారాం, మద్దతుగా పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

మలక్‌పేట, అక్టోబర్ 2 : దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం అన్నిరాష్ట్రాల్లో స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలని ఎఫ్ఈడీ (ఫెడ్) చైర్మన్ మద్దెల గంగారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని దివ్యాంగుల హక్కుల సాధనకై మలక్‌పేటలోని వికలాంగుల జాతీయ ఉద్యానవనంలో గంగారాం మౌన నిరాహార దీక్ష చేపట్టారు. చట్టం 2016 ప్రకారం ప్రతి మూడు నెలలకోసారి కేంద్ర క్యాబినెట్ సెక్రటరి, చీఫ్ సెక్రటరీ సమక్షంలో అనుభవజ్ఞులైన దివ్యాంగులతో సమీక్షించాల ని అన్నారు. జాతీయ సమగ్ర పరిశోధన అభివృద్ధి కేంద్రాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకం, దళిత బంధులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వికలాంగ బంధు పేరుతో రూ.12,50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో ఉద్యోగాలు, ప్రమోషన్లలో 4 శాతం ఇవ్వాలన్నారు. మహిళలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, యాదాద్రి దేవస్థానంలో 50 ఎకరాలు కేటాయించి తిరుపతిలో మాదిరిగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఆసుపత్రి, పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్పొరేటర్ ఆయేషా రుబీనా, ఫెడ్ కార్యదర్శి నాగభూషణం, పద్మశాలి ఫౌండేషన్ చైర్మన్ నర్సింగ్‌రావు, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కోలా సైదులు, బధిరుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, విద్యావర్ధిని, పద్మప్రియ, జనజాగృతి ఉషారాణి పాల్గొని మద్దతుగా నిలిచారు.

## మార్పుకోసం కార్యక్రమాలు



గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి ప్రేమవతి, కార్యదర్శి రాధిక జైస్వాల్ , ఐజీలు రాజేశ్, మురళీబాబు,

మాదన్నపేట, అక్టోబర్ 2: జైలు నందు మార్పు కోసం చక్కటి వాతావరణం కలదని జైళ్ల శాఖ ఖైదీలలో మార్పు కోసం చక్కటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి ప్రేమవతి అన్నారు. ఆదివారం చంచల్‌గూడ మహిళ, పురుషుల జైలులో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్షణికావేశంలో చేసిన చిన్న పొరపాటు జైలు పాలు చేస్తుందని ఒక్క నిమిషం ఆలోచన చేసి ఓపికతో వుంటే నేరాలు చేయకుండా ఉండవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవ సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ , ఐజీలు రాజేశ్, మురళీబాబు, డీఐజీ శ్రీనివాస్, జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, మహిళా జైలు సూపరింటెండెంట్ అమరావతి పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత..కేసు నమోదు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 2 : గాంధీ జయంతి రోజున మద్యం అమ్ముతుండగా పోలీసులు దాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. సీఐ శ్రీధర్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దషాపూర్‌లో అంబటి అంజయ్య కిరాణ స్టోర్‌ను నిర్వహిస్తున్నాడు. గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్ముతుండగా ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించగా మద్యం పట్టుబడింది. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను శంషాబాద్ రూరల్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

బండ్లగూడ, అక్టోబర్ 2 : అభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని బీఆర్‌ఎస్ నాయకుడు ప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానికులతో కలిసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ అభినవ అంబేద్కర్

మెహిదీపట్నం అక్టోబర్ 2 : సీఎం కేసీఆర్ అభినవ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం రెండో దశ దళిత బంధు ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్సీ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని చిత్త శుద్ధితో అమలు చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. మొదటి విడుత కింద రూ.3870 కోట్లు వెచ్చించిందని, రెండో విడుతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1100 మందికి లబ్ధి చేకూరుతుందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో దళిత బంధు పథకం ప్రకటించాలని ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు.

### మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు



| కూరగాయలు | కిలో రూ. | కూరగాయలు | కిలో రూ. |
|---|---|---|---|
| ఆలుగడ్డ | 20 | సొరకాయ | 10 |
| టమాట | 16 | క్యాబేజ్ | 12 |
| వంకాయలు | 20 | క్యారట్ | 30 |
| బెండకాయ | 20 | క్యాలీఫ్లవర్ | 20 |
| మిర్చి | 30 | దొండ | 20 |
| గోకరకాయ | 20 | కీర | 25 |
| చిక్కుడు | 40 | దోసకాయ | 25 |
| బీన్నీస్ | 40 | క్యాప్సికమ్ | 34 |
| బీరకాయ | 20 | బీట్‌రూట్ | 20 |
| కాకరకాయ | 20 | | |

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు